సమావేశంలో మాట్లాడుతున్న కురుమ సంఘం జిల్లా చైర్మన్ మల్లేశం

దొడ్డి కొమురయ్య జీవిత చరిత్రపై సినిమా

చిత్ర దర్శకుడు సేనాపతి

జనగామ, జూలై 23 (నమస్తే తెలంగాణ): తెలంగాణ పోరాటయోధుడు దొడ్డి కొమురయ్య జీవిత చరిత్ర ఆధారంగా, ఆయన పోరాట ప్రతిభను ప్రపంచానికి చాటేలా సినిమా చిత్రీకరిస్తున్నామని దర్శకుడు సేనాపతి అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని కురుమ సంఘం భవనంలో సినిమా నిర్మాణ కమిటీ జిల్లా చైర్మన్ బాల్దె మల్లేశం అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో సేనాపతి మాట్లాడారు. భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి, తెలంగాణ ప్రజల స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం తన ప్రాణాన్ని అర్పించిన కొమురయ్య చిత్రాన్ని అన్ని కుల సంఘాల సహకారంతో నిర్మిస్తున్నట్లు తెలిపారు. ప్రతి జిల్లా నుంచి 30 మంది సహ నిర్మాతలకు అవకాశం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అనంతరం మల్లేశం మాట్లాడుతూ.. జిల్లాలోని కుల సంఘాలతో సమావేశం ఏర్పాటు చేశామని, అన్ని కులాల సహజత్వాన్ని చిత్రంలో ప్రదర్శించేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. అన్ని కుల, మతాలను ఏకతాటిపైకి తెచ్చి కొమురయ్య చిత్రం తీయడం ఒక గొప్ప విషయమని మున్సిపల్ కౌన్సిలర్ కర్రె శ్రీనివాస్ పేర్కొన్నారు. సినిమా నిర్మాణానికి సహ నిర్మాతలుగా రాపోతుల యాదగిరి(గిరి), నల్ల యాదగిరి, దిగోజు సాంబయ్య చారి, శాలివాహన కుమ్మరి సంఘం, ఐల రాములు చేరారు. అనంతరం జిల్లా కమిటీ కోచైర్మన్‌గా దిగోజు నరసింమాచారి, జిల్లా కన్వీనర్‌గా రాపోతుల యాదగిరి (గిరి), జిల్లా కోకన్వీనర్‌గా నిడికొండ రాములు, సభ్యులుగా మైలారం వెంకటేశం ఎన్నికయ్యారు. సమావేశంలో కురుమ సంఘం నాయకులు జాయ మల్లేశ్, రామగిరి సోమేశ్, జూకంటి శ్రీశైలం, కెమిడి ఉపేందర్, కడకంచి మధుసూదన్, యెంద్రు వైకుంఠం, కౌడి శీను, దయ్యాల శ్రీను, మంగ బాలరాజు, మంగ రామకృష్ణ, కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు. అనంతరం నటీ నటులను ఎంపిక చేశారు.

బాల సదనంలో కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

జనగామ, జూలై 23 (నమస్తే తెలంగాణ) : జిల్లా కేంద్రంలోని కోర్టు సమీపంలో మహిళా శిశు సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న బాల సదనాన్ని మంగళవారం కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆకస్మిక తనిఖీ చేశారు. గదులను పరిశీలించి పిల్లలకు అందిస్తున్న ఆహారం, సేవలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సీసీ కెమెరాలను పర్యవేక్షించి విధుల నిర్వహణపై అధికారులు, సిబ్బందికి సూచనలు చేశారు. నైట్ వాచ్‌మెన్ తప్పనిసరి సాయంత్రం 4 నుంచి ఉదయం 9 గంటల వరకు బాలసదనంలో ఉండాలన్నారు. నిర్దేశించిన మెనూ ప్రకారం ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం అందించాలని సదనం సూపరింటెండెంట్‌ను ఆదేశించారు. మెడికల్ ఆఫీసర్, చైల్డ్ హెల్ప్ లైన్, ఇతర ఎమర్జెన్సీ నంబర్లను బోర్డుపై రాసేలా చర్యలు తీసుకోవాలని, భవనం పెండింగ్ మరమ్మతులు పూర్తి చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట జిల్లా సంక్షేమ అధికారిణి జయంతి, జిల్లా బాలల పరిరక్షణ అధికారి రవికాంత్, ఎఫ్ఆర్వో రాజు, బాలసదనం సూపరింటెండెంట్ వేరోనిక ఉన్నారు.

బాల సదనాన్ని తనిఖీ చేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్

కలెక్టర్‌ను కలిసిన సివిల్ ర్యాంకర్ ప్రణయ్

రఘునాథపల్లి: ఇటీవల విడుదలైన యూపీఎస్సీ ఫలితాల్లో ఐఏఎస్‌గా ఎంపికైన మండల కేంద్రానికి చెందిన కొయ్యడ ప్రణయ్ మంగళవారం కలెక్టర్ షేక్‌రిజ్వాన్ భాషను తన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం కలెక్టర్ పాలన, విధివిధానాలు ఎలా ఉంటాయి.. ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి ఎలా తీసుకెళ్లాలి.. అనే విషయాలపై కలెక్టర్‌తో చర్చించినట్లు ప్రణయ్ తెలిపారు. ప్రణయ్‌తో పాటు అయన సోదరుడు పృథ్వీ ఉన్నారు.

నేడు 'భారత నాస్తిక సమాజం' మహాసభలు

పాలకుర్తి, జూలై 23: హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని డాక్టర్ జయగోపాల్ ప్రాంగణంలో ఈ నెల 24న నిర్వహించనున్న 'భారత నాస్తిక సమాజం' సంస్థ రాష్ట్ర మూడో మహా సభలను విజయవంతం చేయాలని రాష్ట్ర కార్యదర్శి గుమ్మడి రాజుల సాంబయ్య కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. మహా సభలకు భారత నాస్తిక సమాజ వ్యవస్థాపకుడు, అమరజీవి డాక్టర్ జయగోపాల్ కుమారులు, కుమార్తెలు శ్యామల, కేంద్ర కమిటీ సభ్యుడు జే రవి, తమిళనాడు రాష్ట్రానికి చెందిన ద్రవిడ కజగం పార్టీ అగ్రనేతలు కుమారేషన్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాసిం, విముక్త చిరుతల ఖచ్చి తెలంగాణ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు జిలుకర శ్రీనివాస్, తెలంగాణ పౌరహక్కుల సంఘం నాయకుడు గడ్డం లక్ష్మణ్, ప్రముఖ కళాకారుడు చుక్క రామనర్సయ్య, మహాత్మా హెల్పింగ్ హ్యాండ్స్ వ్యవస్థాపకుడు గంట రవీందర్, నాస్తిక హేతువాద ఉద్యమకారులు హాజరవుతారని తెలిపారు. దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాల్లో భారత నాస్తిక సమాజం ప్రజలను చైతన్యవంతం చేస్తుందన్నారు.

నేడు ఎమ్మెల్సీతో కుట్టుమిషన్ల పంపిణీ

లింగాలఘణపురం, జూలై 23: జనగామ మండలంలోని యశ్వంతపూర్ సత్యసాయి ఫంక్షన్ హాల్‌లో బుధవారం మహిళలకు కుట్టు మిషన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించనున్నారు. ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై శిక్షణ పూర్తిచేసుకున్న మహిళలకు కుట్టుమిషన్లు అందించనున్నారు. ఆరు నెలల క్రితం మండలంలోని వెయ్యి మంది మహిళలకు గ్రామాల్లో వంద రోజుల పాటు పోచంపల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిక్షణ ఇప్పించి సర్టిఫికెట్లు అందజేశారు. కుట్టు మిషన్లు పంపిణీ చేయాల్సి ఉండగా ఎన్నికల కోడ్ కాణంగా వాయిదా పడింది.

స్టడీ మెటీరియల్ పంపిణీ

స్టేషన్ ఘన్‌పూర్, జూలై 23: మండలంలోని తాటికొండ జడ్పీహెచ్ఎస్ పూర్వ విద్యార్థి రూ. 2లక్షల విలువైన స్టడీ మెటీరియల్‌ను విద్యార్థులకు అందించారు. మంగళవారం పాఠశాల 1995-1996 బ్యాచ్ పదో తరగతి పూర్వ విద్యార్థి సయ్యద్ ఇలియాస్ అలీ పాఠశాల హెచ్ఎం కౌడ రాజేందర్ అధ్యక్షతన 36 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్‌ను తన ప్రతినిధి వక్కల రాజు ద్వారా అందించారు. ఈ సందర్భంగా అలీని గ్రామస్తులు, ఉపాధ్యాయులు అభినందించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రంజిత్, మురళి, రుద్రమాదేవి, అనసూయ, శ్రీనివాస్, గిరెడ్డి ప్రమోదరెడ్డి, సల్ల ఉద్దీన్, సువర్ణ రాణి, రవి పాల్గొన్నారు.

తెగుళ్ల నివారణపై అవగాహన

నర్మెట, జూలై 23: మండలంలోని హన్మంతాపూర్ రైతు వేదికలో మంగళవారం వివిధ విభాగాల శాస్త్రవేత్తలతో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా వరిలో తెగుళ్లు, పత్తిలో చీడల నివారణపై శాస్త్రవేత్తలు రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏవో సంతోషి మాట్లాడుతూ.. కొత్తగా జూన్ 28-2024 వరకు పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన వారు ఆగస్టు 5లోపు రైతు వేదికలో రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలన్నారు. పాత బీమా ఐడీలు ఉన్నవారు ఏమైనా సవరణలు చేసుకోవాలంటే ఈ నెల 30లోపు రైతు వేదికల్లో నామినేషన్ ఏఈవోలకు అందించాలన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, **G.RAVEENDHAR** (Old Name). **S/o. VENKAIAH,** R/o. H.No. 22-8-52, Doctors Colony, Phase - II, Warangal -506002, T.S., That have changed my name as **GATLA RAVINDER** (New Name), **S/o. VENKAIAH.** NTW-0407

CHANGE OF NAME

★I, **NIMMANI SANTOSH, S/o. SRIHARI,** R/o. H.No. 19-10-207, Shambunipet, Rangashaipet, Warangal Dist.- 506002, T.S., Have changed my name as **NIMMANI SANTHOSH, S/o. SRIHARI.** NTW-00

★I, **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPAL CHARY** (Old Name), R/o. Jaggannapet (v), Mulugu(mdl) & Dist.-506343, T.S., Have changed my name as **CHAKRAVARTHULA AVINASH, S/o. CHAKRAVARTHULA VENUGOPALA CHARY** (New Name). NTW-00

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా వివరించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552 HANAMKONDA
9182777563
9182777618 WARANAGAL
9182777556 JAYASHANKAR BHUPALPALLY
9182777559 MULUGU
9182777135 JANGAON
9182777565 MAHABUBABAD
9182777557

వాడీవేడిగా మున్సిపల్ సమావేశం

- అధికారుల తీరుపై గరంగరం..
- సమస్యలు పరిష్కారం కావడంలేదని ఆందోళన
- కమిషనర్ వెంకటేశ్వర్లు నిర్లక్ష్యపు సమాధానంపై 2వ వార్డు కౌన్సిలర్ ఆగ్రహం

జనగామ, జూలై 23 (నమస్తే తెలంగాణ): సమస్యల పరిష్కారం, అధికారులు, సిబ్బంది సమయపాలనపై కమిషనర్‌ను అడిగితే 'నేనేం చేయాలంటూ' నిర్లక్ష్యపు సమాధానం, సభ్యులన్న గౌరవం లేకుండా వ్యవహరిస్తున్న తీరుపై సభ్యుల నిలదీత, ఆగ్రహం, ఆందోళనలతో మంగళవారం జనగామ మున్సిపల్ కౌన్సిల్ సర్వసభ్య సమావేశం వాడీవేడిగా జరిగింది. వార్డుల్లో పేరుకుపోయిన సమస్యలను ప్రతినెలా కౌన్సిల్‌లో ప్రస్తావిస్తున్నా, అధికారులు పట్టించుకోవడంలేదని కౌన్సిలర్లు ఆగ్రహం వ్యక్తం చేశారు. చైర్‌పర్సన్ పోకల జమున అధ్యక్షతన నిర్వహించిన జనగామ మున్సిపల్ సర్వసభ్య సమావేశంలో అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ పాల్గొనగా, కౌన్సిలర్లు తమ వార్డు సమస్యలను ప్రస్తావించారు. తొలుత 2వ వార్డు కౌన్సిలర్ అనిత మాట్లాడుతూ కౌన్సిల్ సమావేశానికి అధికారులు గైర్హాజరైతే తమ గోడు ఎవరికి చెప్పుకోవాలని ప్రశ్నించారు. పారిశుధ్య నిర్వహణలో అధికారులు, సిబ్బంది నిర్లక్ష్యం వహిస్తున్నారని, తన వార్డులో కమిషనర్ పర్యటించడం లేదన్నారు. 4వ వార్డు కౌన్సిలర్ సుమలత మాట్లాడుతూ తమ వార్డులో కుక్కల బెడద తీవ్రంగా ఉందని, ఎన్నిసార్లు చెప్పినా పట్టించుకోవడం లేదని, వెంటనే సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు.

మున్సిపల్ సమావేశంలో పాల్గొన్న కమిషనర్, కౌన్సిలర్లు

కౌన్సిల్ సమావేశానికి సంబంధిత అధికారులు రాకపోవడంతో వార్డు సమస్యలు పరిష్కారం కావడం లేదని, వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తిచెందకుండా చర్యలు తీసుకోవాలని బీజేపీ మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ మహంకాళి హరిశ్చంద్రగుప్త కోరారు. కొందరు కార్మికులకు ఈఎస్ఐ కార్డు లేకపోవడంతో శానిటేషన్ సిబ్బందికి మౌలిక సదుపాయాలు అందడం లేదన్నారు. దీనిపై అదనపు కలెక్టర్ పింకేశ్‌కుమార్ మాట్లాడుతూ సమావేశానికి రాని సంబంధిత అధికారులను వివరణ కోరాలని కమిషనర్‌ను ఆదేశించానని, ఆయన గైర్హాజరైన అధికారులపై చర్యలు ఉంటాయన్నారు. కౌన్సిలర్లు వంగాల కల్యాణి, రమ్య మాట్లాడుతూ శానిటేషన్ వర్కర్లు పూర్తిస్థాయిలో పనిచేయడం లేదని, వార్డులో ఎక్కడ పడితే అక్కడ చెత్త పేరుకుపోయిందని, వెంటనే తొలగించాలన్నారు. తమ వార్డుకు లేబర్‌ను పెంచాలని, పోచమ్మ టెంపుల్ వద్ద గుంతల రోడ్డు వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతోందని బండ పద్మ కోరారు. తమ వార్డు పరిధిలో నీటి సమస్య ఉందని, వాటర్ ట్యాంక్ నిర్మించాలని కౌన్సిలర్ ఉడుగుల శ్రీలత కోరారు. అదేవిధంగా పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ.. వర్షాకాలంలో మొక్కలను నాటాలని, రైల్వే అండర్ గ్రౌండ్ వద్ద పనులు పూర్తికావడం లేదని, అన్ని వార్డుల్లో రూ.ఐదు లక్షల అభివృద్ధి పనులు కేటాయించాలని, రైల్వే క్వార్టర్స్ వద్ద ప్రహరీ కూలి ప్రజలకు ఇబ్బంది కలుగుతుందని వెంటనే నిర్మించాలని కోరారు. శ్మశాన వాటికకు నిధులు కేటాయించాలని, అభివృద్ధి పనులు చేపట్టాలని, అండర్ రైల్వే బ్రిడ్జి నుంచి మురికి నీరు రావడంతో ప్రజలు తీవ్ర ఇబ్బంది పడుతున్నారని, సమస్యను పరిష్కరించాలని పేర్కొన్నారు. సమావేశంలో వైస్ చైర్మన్ మేకల రాంప్రసాద్, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మేనేజర్ రాములు, ఏఈ మహిపాల్, ఇన్‌చార్జి శానిటరీ ఇన్‌స్పెక్టర్లు మధు, శ్రీకాంత్, కోఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు. కాగా, సమావేశంలో 22 ప్రధాన ఎజెండా అంశాలు 8 అదనపు ఎజెండాలు కలుపుకొని మొత్తం 30 అంశాలను ఆమోదించారు.

నేడు కేటీఆర్ పుట్టినరోజు వేడుకలు

తరిగొప్పుల, జూలై 23: మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణంలో నేడు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారక రామారావు జన్మదిన వేడుకలు నిర్వహించనున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు పింగిళి జగన్మోహన్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. కార్యక్రమానికి ఎంపీటీసీలు, ఫ్యాక్స్ డైరెక్టర్లు, మాజీ సర్పంచ్‌లు, ప్రజాప్రతినిధులు, అన్ని గ్రామ శాఖల అధ్యక్షులు, సీనియర్, యూత్ నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

నాణ్యమైన మాంసం అమ్మాలి

తరిగొప్పుల, జూలై 23: చికెన్, మటన్ షాపుల నిర్వాహకులు ప్రజలకు నాణ్యమైన మాంసాన్ని విక్రయించాలని మండల పశువైద్యాధికారి ప్రియాంక అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో చికెన్, మటన్ షాపులను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి మాట్లాడారు. షాపుల వద్ద పరిశుభ్రత పాటించాలని, ఫ్రిజ్‌లో పెట్టిన, చనిపోయిన, వ్యాధులు సోకిన గొర్రెలు, కోళ్లను అమ్మరాదన్నారు. అలాంటివి విక్రయిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

'రైతు బీమా'కు ఆగస్టు 5 వరకు అవకాశం

దేవరుప్పుల, జూలై 23: రైతు బీమా చేసుకునే వారు ఆగస్ట 5లోపు దరఖాస్తులు అందజేయాలని పాలకుర్తి ఏడీఏ పరశురాం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. కొత్తగా పట్టాపాసుపుస్తకాలు పొందిన వారు, నేటికీ బీమా చేసుకోని 18 నుంచి 59 సంవత్సరాల వయస్సు వారు బీమాకు అర్హులన్నారు. మరోవైపు రైతు బీమాలో తప్పుల సవరణకు ఈనెల 30 వరకు అవకాశమున్నదని తెలిపారు. ఏఈవో సాగర్ ఉన్నారు.

గుంతలను పూడ్పించిన ఎస్సై

లింగాలఘనపురం, జూలై 23: ఇటీవల కురిసిన వర్షాలకు మండలంలోని పలు రోడ్లు ధ్వంసమయ్యాయి. దీంతో ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో లింగాలఘనపురం ఎస్సై చింతరాజు ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి మంగళవారం రహదారులపై గుంతలను పూడ్పించారు. జేసీబీ, డోజర్, ట్రాక్టర్లతో మొరం, సిమెంట్ కంకర మిశ్రమంతో పూడ్పించారు. దీంతో మండల ప్రజలు ఎస్సైని అభినందిస్తున్నారు.

లయన్స్ సేవలను విస్తరించాలి

జనగామ, జూలై 23 (నమస్తే తెలంగాణ): సమాజంలో అవసరార్థులను ఆదుకునే లయన్స్‌సేవా సంస్థ విస్తరణలో నాణ్యత పాటించాలని 320ఎఫ్ జిల్లా గవర్నర్ లయన్ కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి లయన్స్‌భవన్‌లో శ్రీభాష్యం రఘు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో క్లబ్ జనగామ ఆబాద్ 34వ కార్యవర్గ సభ్యుల పదవీ ప్రమాణ స్వీకారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వసుదైక కుటుంబం లయన్స్ సంస్థలో సభ్యులై సేవల్లో పాల్గొనడం వల్ల లభించే సంతృప్తి వెలకట్టలేమన్నారు. ఇన్‌స్టాలేషన్ అధికారిగా పాలొన్న ఫస్ట్ వైస్ జిల్లా గవర్నర్ కే చంద్రశేఖర్ నూతన కార్యవర్గంతో ప్రమాణ స్వీకారం చేయించారు.

లయన్స్ క్లబ్ జనగామ ఆబాద్ అధ్యక్షుడిగా బాధ్యతలు స్వీకరిస్తున్న నాగేశ్వర్‌రావు

ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలి

చిల్పూరు, జూలై 23: ముదిరాజ్‌లను బీసీ 'ఏ'లో చేర్చాలని కోరుతూ సంఘం మండల అధ్యక్షుడు కండ్లకోలు శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా ప్రమోటర్ నీల రాజు, చిల్పూరు మండల నాయకులు తహసీల్దార్ సరస్వతికి వినతిపత్రం అందజేశారు. అనంతరం పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో సంఘం మండల ఉపాధ్యక్షుడు శాగ నాగేశ్, జాంగిటి కుమార్, చిల్పూరు ముదిరాజ్ యూత్ అధ్యక్షుడు ఈర్ల కనుకరాజ్, శాగ రామేశ్, కండ్లకోలు బాలరాజ్, ఈర్ల రాజు, శాగ వెంకటేశ్వర్లు, పుప్పల రవికుమార్, భిక్షపతి, కొత్తపల్లి యాకరాజ్ పాల్గొన్నారు.

విద్యుత్ బిల్లుల వసూలు వివరాల సేకరణ

స్టేషన్‌ఘణపూర్, జూలై 23 : మండల కేంద్రంలో విద్యుత్ బిల్లుల వసూలు వివరాలను డీఈ హుస్సేన్‌నాయక్ మంగళవారం సేకరించారు. శివునిపల్లిలోని ఆదిత్య ఐటీఐలో విద్యుత్ బిల్లు గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం డివిజన్ కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో రైస్ మిల్లులు, కళాశాలల విద్యుత్ బిల్లులను పరిశీలించారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేసే క్రమంలో జాగ్రత్తలు పాటించాలన్నారు. ఆయన వెంట లైన్‌మెన్ కాల్‌రాం, జేఎల్ఎం వెంకటేశ్, రాములు, కట్టర్ సురేశ్, ప్రిన్సిపాల్ వెంకటేశ్‌రావు పాల్గొన్నారు.

వివరాలు తెలుసుకుంటున్న డీఈ హుస్సేన్‌నాయక్

రుణమాఫీని నెలాఖరు వరకు పూర్తి చేయాలి

దేవరుప్పుల, జూలై 23: ప్రభుత్వం చేపట్టిన రైతుల వ్యవసాయ రుణమాఫీ ప్రక్రియను ఈ నెలాఖరు వరకు పూర్తి చేయాలని జనగామ ఆర్డీవో కొమురయ్య బ్యాంకర్లకు సూచించారు. మంగళవారం దేవరుప్పుల లోని యూనియన్ బ్యాంకు, సింగరాజుపల్లి లోని గ్రామీణ వికాస బ్యాంకులను పరిశీలించిన ఆయన మేనేజర్లు, రైతులకు పలు సూచనలు చేశారు. ప్రభుత్వం ఇప్పటికే మాఫీ చేసిన రూ.లక్ష నెలాఖరు వరకు రెన్యువల్ చేసి రైతుల ఖాతాల్లో వేయాలన్నారు. వచ్చే నెలలో రూ.2 లక్షలలోపు రుణమాఫీ అందనున్న నేపథ్యంలో రద్దీ తగ్గేలా వేగవంతంగా రైతు రుణాలను రెన్యువల్ చేయాలన్నారు. కాగా, అదే సమయంలో రైతులు సంయమనం పాటించి, బ్యాంకుల్లో లైన్లలో వస్తే తొందరగా పనులు జరుగుతాయన్నారు. తహసీల్దార్ హుస్సేన్, ఆర్ఐ రాజు ఉన్నారు.

యూనియన్ బ్యాంకులో రైతులతో మాట్లాడుతున్న ఆర్డీవో కొమురయ్య

కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ ఎన్నిక

రఘునాథపల్లి, జూలై 23: కబడ్డీ అసోసియేషన్ మండల నూతన కమిటీని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. చైర్మన్‌గా గంగిడి నర్సిరెడ్డి, అధ్యక్షుడిగా ఎర్రోళ్ల కుమార్‌గౌడ్, ఉపాధ్యాక్షులుగా మినుముల వెంకట్‌రెడ్డి, కౌడగాని మనోహర్, ఎండీ యాకూబ్, చీమలపాటి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య, సహాయ కార్యదర్శులుగా అదునూరి ఉప్పల్లయ్య, గాదె మహేందర్‌రెడ్డి, ఎండీ సర్వర్, తోటకూరి మల్లేశ్, కోశాధికారిగా చీమలపాటి రవీందర్, సభ్యులుగా టీ అనిల్, రంగు రాజు, బీ కుమార్, ఎన్ యాకస్వామి, బీ మధు, వీ శ్రీనివాస్, ఎం సాంబ, పీ శ్రవణ్, కే భద్రయ్య, కే శ్రీనివాస్ ఎన్నికయ్యారు.

కెనాల్ రోడ్డును పరిశీలిస్తున్న ఐబీ ఏఈ విద్యాసాగర్, కాంగ్రెస్ నాయకులు

కెనాల్ భూమి ఆక్రమణపై చర్యలు తీసుకోవాలి

దేవరుప్పుల, జూలై 23: నవాబుపేట నుంచి దేవరుప్పులకు వచ్చే దేవాదుల కాల్వ 21ఎల్ ఆఫ్ ఎల్-2 కామారెడ్డిగూడెం శివారులో కాల్వ పక్కన ఉండే ఇన్‌స్పెక్షన్ పాత్ ఆక్రమణకు గురైందని, ఆక్రమణదారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు అన్నారు. రామ్మోహన్‌రావు అనే కాంట్రాక్టర్ ఈ ప్రాంతంలో భూమి కొన్నాడని, కాల్వ పక్కన ఉండే రోడ్డును దున్నాడన్నారు. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నల్ల శ్రీరాం ఫిర్యాదు మేర నీటి పారుదలశాఖ ఏఈ విద్యాసాగర్‌తో పాటు పార్టీ నాయకులు ఆక్రమణ స్థలాన్ని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఐబీ ఏఈ విద్యాసాగర్ మాట్లాడుతూ.. ఇన్‌స్పెక్షన్ పాత్ దున్నిన మాట వాస్తవమని, ఈ పాత్‌ను కొలిచి ఆక్రమణదారును ఖాళీ చేయిస్తామని తెలిపారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు కాసారపు ధర్మారెడ్డి, తోటకూరి పాండుకృష్ణ, ఎస్ఎసీ, ఎస్టీసెల్ మండల అధ్యక్షులు ఇనుముల నాగరాజు, భూక్యా సజ్జన్, రెడ్డిరాజుల రమేశ్, దామెర అనిల్, గుగులోత్ నరేందర్, పల్లపు రవి, ఎన్ఎస్‌యూఐ మండల అధ్యక్షుడు ఉపేందర్, నిమ్మల గణేశ్ ఉన్నారు.

తెలంగాణ అమరవీరుల కుటుంబాలకు రూ.25వేల పెన్షన్ మంజూరు చేయాలి

తెలంగాణ ఉద్యమ జేఏసీ డిమాండ్

జనగామ, జూలై 23 (నమస్తే తెలంగాణ) : తెలంగాణ తొలి, మలిదశ అమరవీరుల కుటుంబాలకు నెలకు రూ. 25వేల పెన్షన్ మంజూరుకు నిధులు కేటాయించాలని, ఉద్యమకారులకు 250 గజాల ఇంటి స్థలాన్ని కేటాయించాలని, ఇవి అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ప్రకటించి కాంగ్రెస్ పార్టీ ఎన్నికల హామీని నెరవేర్చాలని తెలంగాణ ఉద్యమ జేఏసీ నాయకుడు మంతెన మణికుమార్, వంగ భీమ్‌రాజ్ డిమాండ్ చేశారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం తొలిసారి నిర్వహిస్తున్న బడ్జెట్ సమావేశాల్లో తెలంగాణ ఉద్యమకారులు, అమరుల కుటుంబాలకు భరోసా కల్పించేలా ప్రకటన చేయాలన్నారు. కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అమరుల కుటుంబాలకు రూ.25వేల గౌరవ పింఛన్ ప్రకటించి అమలు చేయాలని, అమరుల కుటుంబంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని, చదువుకునే వారి పిల్లలకు ఉచిత విద్య అందించాలన్నారు. నిధులు, నియామకాల కోసం నిరుద్యోగులు విలువైన సమయాన్ని, డబ్బు కోల్పోయిన కుటుంబాల ఆర్థిక స్థితిగతులను దృష్టిలో ఉంచుకొని ఎన్నికల హామీలన్నీ అమలు చేయాలన్నారు.

మణికుమార్

భీమ్‌రాజ్

ఓవర్‌లోడ్ నియంత్రణకు విద్యుత్ కెపాసిటర్ బ్యాంకులు

ట్రాన్స్‌కో ఎస్ఈ వేణుమాధవ్

జనగామ, జూలై 23 (నమస్తే తెలంగాణ): వినియోగదారులకు మరింత మెరుగైన, నాణ్యమైన విద్యుత్ సరఫరా లక్ష్యంగా జనగామ సర్కిల్ పరిధిలో ఇప్పటికే 13 కెపాసిటర్ బ్యాంకులు ఏర్పాటు చేశామని ట్రాన్స్‌కో జిల్లా సూపరింటెండింగ్ ఇంజినీర్ టీ వేణుమాధవ్ అన్నారు. కొత్తగా మరో కెపాసిటర్ బ్యాంకు పెడుతున్నామని, వోల్టేజ్‌లో హెచ్చు తగ్గులు లేకుండా ఇవి ఉపయోగపడుతాయన్నారు. అంతేకాకుండా సబ్‌స్టేషన్, లైన్లలో విద్యుత్ సరఫరాలో ఓవర్‌లోడ్ కాకుండా నియంత్రిస్తాయని తెలిపారు. సబ్‌స్టేషన్లలో 1ఎంవీఏఆర్, 2ఎంవీఏఆర్ కెపాసిటర్లు పెడుతున్నామని, 11 కెవి లైన్లలో 600 కేవీఆర్ కెపాసిటర్లు అమర్చడం వల్ల పవర్ ఫాక్టర్ మెరుగు పడుతుందన్నారు. వీటి వల్ల ట్రాన్స్‌ఫార్మర్లపై లోడ్ భారం తగ్గి మోటర్లు కాలిపోకుండా మన్నిక పెరుగుతుందని ఎస్ఈ వివరించారు.

ఏకకాలంలో రుణమాఫీ చేయాలి

పాలకుర్తి, జూలై 23 : రాష్ట్ర ప్రభుత్వం ఏకకాలంలో రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని సీపీఎం జిల్లా కమిటీ సభ్యుడు చిట్యాల సోమన్న కోరారు. మంగళవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే రైతులు తీసుకున్న రణాన్ని ఏకకాలంలో మాఫీ చేస్తామని సీఎం ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలన్నారు. ప్రస్త